
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION
నిజామాబాద్ శుక్రవారం 1 మే 2026 సంపుటి : 16 సంచిక : 88 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# సహాయం కోసం ఎదురు చూస్తున్న కుటుంబం



## పంచాయతీ కార్మికుని కుమారుడు పదిలో ఘనవిజయం
## తండ్రి పంచాయతీ కార్మికుడు,తల్లి మతిస్థిమితం







**సదాశివనగర్, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామానికి చెందిన కూతురు సంగమేశ్వర్. కు ముగ్గురు కుమారులు పెద్ద కుమారుడు సుదర్శన్. తినడానికి తిండి లేక వండి పెట్టనీకి అమ్మలేక తండ్రి సంగమేశ్వర్. మర్కల్ గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్మికునిగా పనిచేస్తూ వచ్చిన డబ్బులతో పిల్లల్ని పోషించేవాడు. ఉదయం పూట పంచాయతీ పనులలో బిజీగా ఉండగా పొట్ట కూటి కోసం జీవనం సాగించగా పిల్లలకు వంట వార్పు చేసి బడికి పంపే భార్య లేక తెలిసిన వారి తో పిల్లలకు ఆకలి తీర్చుతూ బడికి పంపసాగాడు. తెలిసిన వారితో చిన్నపాటి హాస్టల్లో ఉప్పలవాయి ఎస్సీ హాస్టల్లో చేర్పించగా జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ పాఠశాల ముగిశాక హాస్టల్ కు చేరుకొని తిరిగి యధావిధిగా ఉదయం స్కూలుకు సాయంత్రం హాస్టల్ కు వస్తూ చదువు సాగించగా దసరా,సంక్రాంతి సెలవులకు స్నేహితులు వారి తల్లిదండ్రులు ఇంటికి తీసుకు వెళుతుంటే మా తండ్రి తీసుకెళుతాడో లేదో అంటూ బిక్కుబిక్కుమంటూ గేటు పట్టుకొని ఏడ్చే వాడు సుదర్శన్. కుటుంబ పరిస్థితిని చెబుతూ తండ్రి నీ ఎదుగుదలకు నేను కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాను ఇక్కడ ఉండి చదువుకుంటే బాగుంటుందని మొదటి కుమారుని హాస్టల్లో చేర్పించగా ఏమీ లెక్క చేయకుండా అర కొర స్థితిలో ఉంటూ సుదర్శన్ ఎట్టకేలకు బుధవారం వెలువడిన 10 ఫలితాల్లో 10 పాసై ఘన విజయంతో 416 మార్కులు సాధించాడు. పదవ తరగతి ముగిశాక ఇంటివద్ద తిండికి తిప్పలు వేసుకోనికి బట్టలు సరిగ్గా లేక పిల్లల్ని తెలిసిన వారి సహాయంతో పాత బట్టలతో పిల్లల జీవితాన్ని కొనసాగిస్తున్నారు. పిల్లలకి కడుపునిండా తిండి లేక మా నాన్న ఎప్పుడు వస్తాడు అంటూ దర్వాజా పట్టుకొని ఎదురు చూసే ముగ్గురు కొడుకులు దిక్కుతోచని స్థితిలో ఏమి చేయాలో తెలియక వంట పాత్రలో అన్నం లేక బిక్కుబిక్కుమంటున్న పంచాయతీ కార్మికుని కుమారులు మనసున్న మా రాజులు నా పిల్లల పరిస్థితి కై పొట్ట కూటికోసం,బట్టల కోసం మీరు వీలైనంతగా నా కుమారులకు సహాయం చేస్తారని కోరుకుంటున్నాను. 9490648504 నంబర్ కు ఫోన్ పే చేసి పంచాయతీ కార్మికుని పిల్లల్ని ఆదుకుంటారని మనస్పూర్తిగా తెలియజేస్తున్నాను. ఫోన్ పే చేసే పంచాయతీ కార్మికుని తండ్రి పేరు సంగమేశ్వర్. కు వీలైనంత ఫోన్ పే చేసి ఆదుకోవాలని కోరుచున్నాను.

# 'నీట్' పకడ్బందీగా నిర్వహించాలి
## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**డిచ్‌పల్లి**



తెలంగాణ యూనివర్సిటీలో ఈనెల 3న నిర్వహించనున్న నీట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం పరిశీలించారు. కళాశాల పరీక్షా కేంద్రాన్ని కలియదిరిగి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని, అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి పరీక్ష సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ రాంబాబు, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ చక్రవర్తి, సిబ్బంది ఉన్నారు.

**పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు**
**సీపీ సాయిచైతన్య**

వినాయక్‌నగర్, ఏప్రిల్ 30: జిల్లాలో నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మోడల్ సైన్స్ నీట్ పీజీ ఎగ్జామినేషన్ మే 2న నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రం వద్ద 163 సెక్షన్ అమలులో ఉంటుందని సీపీ సాయిచైతన్య గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కమిషనరేట్ పరిధిలోని ఆర్సపల్లి పరిధిలో శనివారం జరిగే పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షా కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో 63 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసరాల ప్రాంతాల్లో 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్స్ మూసి ఉంచాలని సీపీ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నామని, సెంటర్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని సీపీ వెల్లడించారు.

# కాంటా కోసం పడిగాపులు!
## సింగీతంలో ప్రారంభించని కొనుగోళ్లు.. 20 రోజులుగా రైతన్నల ఎదురుచూపులు
## ఆందోళనకు గురిచేస్తున్న అకాల వర్షాలు.. పట్టించుకోని సంబంధిత అధికారులు
## జొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత కరువు

**నిజాంసాగర్**



మహ్మద్‌నగర్ మండలంలోని సింగీతం గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేశారు. కానీ ధాన్యాన్ని కాంటా చేయడం మరిచారు. గ్రామంలో ఇటీవల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో రైతులు సంతోషించారు. సుమారు 20 రోజుల క్రితం కేంద్రానికి ధాన్యం తీసుకురాగా, ఇప్పటివరకూ కాంటా చేయకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ కేంద్రం వద్ద పంట నూర్పిళ్లు చేపట్టారు. ప్రభుత్వం విధించిన తేమ ప్రకారం ధాన్యం సిద్ధం చేశారు. తీరా కాంటా ఎప్పుడు ప్రారంభిస్తారని రైతులు అడిగితే రేపుమాపు అంటూ నిర్వాహకులు చెప్పడంతో ఎదురుచూపులు తప్పడంలేదు. 20 రోజులుగా రైతులు ఉదయం, రాత్రి కొనుగోలు కేంద్రం వద్దే పడిగాపులు కాస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిలో వాతావరణంలో ఒక్కోసారి మార్పులు సంభవిస్తున్నాయి. ఎప్పుడు వర్షం కురుస్తుందోనని ఆందోళన చెందుతున్న రైతన్నలు వెంటనే కాంటా ప్రారంభించాలని కోరుతున్నారు.

**జొన్న కొనుగోలు కేంద్రం జాడ కరువు**

ధాన్యం కొనుగోలు కేంద్రానికే జొన్నను సైతం రైతులు పెద్ద మొత్తంలో తీసుకువచ్చారు. ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు కొనుగోలు చేస్తామన్న ఆదేశాలు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అసలు జొన్నలు కొనుగోలు చేస్తుం దా లేదా అనే దానిపై స్పష్టత కరువైంది. వెంటనే జొన్న కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ముప్కాల్‌లో ఉద్రిక్తత



బస్టాండ్ నిర్మాణం కోసం తరలి వచ్చిన జనం
పోలీసులకు గ్రామస్తులకు మధ్య వాగ్వివాదం
అభివృద్ధి కోసం ఎంత దాకా అయినా పోరాడుతాం

# ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ



– మే 2న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సభలు: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 30. (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన మరియు ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణలో భాగంగా, తేదీ: 02-05-2026న జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి సభల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజా పాలన అంటే ప్రజల వద్దకే పాలన. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో సభలు నిర్వహించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, సత్వర పరిష్కారం చూపడమే మన లక్ష్యం" అని తెలిపారు. "సభలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. అర్జీల స్వీకరణ, పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి. తాగునీరు, నీడ, వైద్య సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలి" అని అధికారులకు సూచించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమీక్షా



సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మదన్ మోహన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి మురళి మరియు సిపిఓ రఘునందన్ పాల్గొన్నారు.

# శుభ కార్యాయాలకు నిలయం

శ్రీ నిమిషంబ దేవి ఆలయం

**ప్రజా జ్యోతి, బాల్కొండ** : శ్రీ నిమిషంబ సన్నిధి లో మొదటి వివాహం అలకొండ పురి రమ్య నగై: నవబి రావృతా ! తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతి ష్ఠితా : (తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ, వల్లకొండ, ఏ బాల్కొండ అనే గ్రామంలో శ్రీ నిమిషంబ "పంచ లోహ విగ్రహం 524 సంవత్సరాలనుండి "పూర్వం నుండే నిత్య నైవేద్య పూజలు అందుకుంటూఉంది. ఈ ఆలయంలో మొట్ట మొదటి వివాహం తేదీ 30 తేదీ వైశాఖ శుద్ధ చతుర్ధశి గురువారం ఉదయం 11:10 లకు వివాహం జరుగటం విశేషం. ఇందుకు సంబదించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాదు జిల్లా భీంగల్ కు చెందిన బ్రహ్మ రౌతు సుజాత,రాధాకిషన్ కుమారుడు బి.తరుణ్ కుమార్ వర్మ,ఆర్మూర్ కు చెందిన నాంపల్లి మౌనిక, విజయ్ కుమార్ దత్త పుత్రిక తో వివాహశీ కన్నుల నిండుగా జరిగింది. ఈ వివాహంలో నిజామాబాదు, నిర్మల్,



ఆదిలాబాద్,మెదక్,జగిత్యాల నుండి భక్తులు హాజరైనారు. పెళ్లి పెద్దలుగా బాల్కొండ చౌదరి బ్రహ్మ రౌతు గంగాధర్,అమ్మ ఆలయ సేవకు లైన బి.ఆర్. నర్సింగ్ రావు, బి, చిన్న గంగాధర్,బి. గోపి, జనార్దన్ (వెంకమ్మ )బి. జగదీశ్వర్, బి.



రాహుల్,బి. లింబెష్,బి. నరేష్, బి. కమల్, బి. మనోజ్, బి. నితిన్,మరియు బి. సత్యనారా యణ,ఆర్మూర్ నుండి నాంపల్లి నర్సయ్యా,నాంపల్లి విజయ్ కుమార్,తో పాటు పెళ్ళికి హాజరైన అతిథులందరు వదు వరుల్ని ఆశీర్వదించారు.

# కిసాన్ నగర్ గ్రామంలో లంగర్ బీడీ కంపెనీలో 140వ మే డే వాల్ పోస్టర్స్ ఆవిష్కరణలి

**ప్రజా జ్యోతి,బాల్కొండ :** ప్రపంచ కార్మికులార ఏకం కండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్ల తప్ప,రద్దు చేయాలి నాలుగు లేబర్ కోడ్లను, అమెరికా ఇరాన్ పై చేస్తున్న దాడులను ఖండించాలి అనే నినాదాలతోతెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కిసాన్ నగర్ పట్టణ కేంద్రంలోని లంగర్ బీడీ కంపెనీలో మే డే వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం ముత్తన్న మాట్లాడుతూ 1886 సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం కావాలని ఉద్యమిస్తున్నటువంటి కార్మికుల పైన అక్కడి ప్రభుత్వం కాల్పులు జరిపి కార్మికులను బలి తీసుకుందని వారి రక్తం లో నుంచి పుట్టిందే ఎర్రజెండా అని వారు అన్నారు. ఈ



ఎర్రజెండా ఆధ్వర్యంలో భారతదేశంలోనీ కార్మికులు 44 చట్టాలు సాధించుకున్నారని కానీ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 15 చట్టాలను నిర్వీర్యం చేస్తూ 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకువచ్చి కార్మికులు అన్యాయం చేసిందని. వారు అన్నారు పెట్టుబడి దారులకు కార్పొరేట్ వ్యవస్థలకు అనుకూలంగా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తుందని వారు అన్నారు. తక్షణమే ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అదేవిధంగా అమెరికా సామ్రాజ్యవాద దేశం ఈరోజు తన ఆధిపత్యం కోసం జరుగుతున్నటువంటి ఇరాన్ పై దాడిని ఆపివేయాలని ఈ యుద్ధం వల్ల అనేక చిన్న దేశాలు నష్టపోతున్నాయని వారు తెలిపారు కాబట్టి ఐక్యరాజ్యసమితి చొరవ తీసుకొని యుద్ధాన్ని శాశ్వతంగా ఆపివేసే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎండి నజీర్, నిమ్మల నిఖిల్,రాజు వి. లావణ్య,అదుర్స్ గంగామణి, గంగ నర్సయ్య,పుష్ప లత తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాయి గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో హెప్సీబా రాణి

పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను కామారెడ్డి ఎంపీడీవో హెప్సీబా రాణి గురువారం గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. ఉపాధి పనుల అమలు విధానం, కూలీల హాజరు, పనుల నాణ్యత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఆమె సమగ్రంగా తనిఖీ చేశారు. పనులు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నాణ్యతతో కొనసాగించాలని, కూలీలకు సమయానికి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో హెప్సీబా రాణి మాట్లాడుతూ ఉపాధి



హామీ పథకం గ్రామీణ పేదలకు ఆర్థిక భరోసా కల్పించే ముఖ్యమైన పథకమని, ప్రతి అర్హత గల కార్మికుడు ఈ పథకం ద్వారా ఉపాధి పొందేలా గ్రామ పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ఉపయోగపడే చెరువుల పూడికతీత, రహదారుల మరమ్మతులు, కాలువల శుభ్రత, మొక్కల సంరక్షణ వంటి పనులను ప్రాధాన్యతగా చేపట్టాలని ఆమె పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని పనులను ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. కూలీలు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, ఉపాధి హామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘ కార్యదర్శి సాయిబాబా బహుమతులను చేశారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రాంణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పది ఫలితాల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు, కాలేజ్ బ్యాగ్, సర్టిఫికెట్ ఫోల్డర్, ఆక్స్ఫర్డ్ డిక్షనరీ లు విద్యార్థులకు బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలియజేస్తూ ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, ఉత్తీర్ణలైన విద్యార్థి విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మీరు కోరుకునే ఉన్నత స్థితికి చేరాలని కరుకుంటూ విద్యార్థులకు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. మండల టాపర్ విద్యార్థికి ఆర్థిక సహాయం.. పదవ తరగతి పరీక్షా సమయంలో తన తండ్రిని కోల్పోయిన బాధను దిగమింగుకొని పరీక్షకు హాజరై,పది ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచినా శ్రీదీప్‌కు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తండ్రి మరణంతో ఏర్పడిన శూన్యాన్ని



అధిగమించడంలో శ్రీదీప్ చూపిన ధైర్యాన్ని, మనోధైర్యాన్ని ఆయన అభినందించారు. ఇకముందు ఈ విద్యార్థికి అన్ని విధాలా సహాయం సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.20 లక్షలు మంజూరు గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం

**బాన్సువాడ ఆర్సి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** బీర్కూరు మండలంలోని సాంబాపూర్ గ్రామ అభివృద్ధికి మరో అడుగు పడింది. నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా రూ.20 లక్షలు మంజూరు కావడంతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు భవనం నిర్మాణానికి సంబంధించిన మార్కింగ్ పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఈ భవనం కీలక పాత్ర పోషించనుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భవనం పూర్తయిన తర్వాత గ్రామపాలన మరింత సులభంగా సాగడమే కాకుండా ప్రజలకు అవసరమైన సేవలు ఒకే చోట అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఈ రాకేష్, గ్రామ సర్పంచ్ రామ్‌చందర్, సెక్రటరీ గురు, వార్డ్ మెంబర్ సత్యనారాయణ, అజ్మీరా హీరో, కురుమ హనుమాన్లు, బంగారు రవి, కురుమ శేఖర్, గైక్వాడ్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి ఫలితాలలో జిల్లాస్థాయిలో మంచి మార్కులు సాధించిన టీ. వీక్షణ రెడ్డి..




**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 30. (ప్రజాజ్యోతి)** పదవ తరగతి ఫలితాల్లో కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఆర్ఆర్ స్కూల్ విద్యార్థిని టి. వీక్షణ రెడ్డి 577 మార్కులు సాధించి అత్యుత్తమైన ప్రతిభను కనబరిచి జిల్లాస్థాయిలో మంచి మార్కులు సాధించింది. మరియు శ్రీ మేధా 569, పృథ్విజ 566, ఎం.డి. సుఫియాన్ 563, ఎస్ లక్ష్మి నివాస్ రెడ్డి 561, మార్కులు సాధించినందుకు, ప్రతిభను కనబరిచినందుకు విద్యార్థులను ఆర్ఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ టీ.నరేందర్ రెడ్డి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు. మండలంలో విద్య ప్రమాణాలు మెరుగుపడతాయని భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని, అలాగే తమ విద్యా సంస్థలు అనుభవం అంకితభావం కలిగిన బోధన సిబ్బంది ఉండటం వలన ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని , విద్యార్థులు విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని వారి ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరము కృషి చేస్తామని, ఎస్ఎస్సి లో విజయం సాధించిన విద్యార్థులకు ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు బోధన బోధనంతర సిబ్బందికి పాఠశాల తరపున ప్రిన్సిపల్ టీ. నరేందర్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు.

## అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 30. (ప్రజాజ్యోతి)** జిల్లాలో నిర్మాణంలో నిలిచిపోయిన అంగన్వాడీ భవనాల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి, డీఈపీఆర్ఓ, డిడబ్ల్యూఓ, సీడీపీఓలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ పనుల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు త్వరితగతిన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడెక్కడ నిర్మాణ అవసరాలు ఉన్నాయో గుర్తించి, అక్కడ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అన్ని నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి అంగన్వాడీ కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.



## మిత్రుడి కుమార్తె పెళ్లికి అండగా నిలిచిన ఎన్నారై బల్ల ఆంజనేయులు

**రాజంపేట ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో గురువారం జరిగిన నవ్య వివాహానికి ఎన్నారై బల్ల ఆంజనేయులు అనిల్ హాజరై ఆర్థిక సాయం అందజేశారు. కృష్ణవేణి, కీ॥శే॥ రవీందర్ గౌడ్ దంపతుల కుమార్తె వివాహంలో పాల్గొన్న ఆయన, రవీందర్ గౌడ్ తనకు సన్నిహిత మిత్రుడని పేర్కొన్నారు. అవసర సమయంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడం తన బాధ్యతగా భావించానని తెలిపారు. కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



## కో ఆప్షన్ బరిలో బి జె పి అభ్యర్థి రాజా సింగ్

**బాన్సువాడ ఆర్ సి ఎప్రిల్ 30 ప్రజా జ్యోతి** బాన్సువాడ మున్సిపాలిటీలో జరగనున్న కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలకు మైనారిటీ కోటా కింద బిజెపి కార్యకర్త రాజాసింగ్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కోనాల గంగారెడ్డి కౌన్సిలర్లు గజ్జల మహేష్ , పాశం భాస్కర్ రెడ్డి , సామల శ్రీకాంత్ నాయకులు గుడుగుట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ బాన్సువాడలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక అవసరమని అది కేవలం బిజెపితోనే సాధ్యమని అన్నారు బాన్సువాడ మున్సిపాలిటీలో కౌన్సిలర్లుగా గెలిచిన అభ్యర్థులు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు మున్సిపాలిటీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 90% నిధులని అందించడం జరుగుతుందని అన్నారు కాబట్టి పట్టణం అభివృద్ధి చెందాలంటే చదువుకున్నవారు యువకులు రాజకీయ నాయకులుగా ఎదగడం ఎంతో అవసరం అని అన్నారు కావున మున్సిపల్ కౌన్సిలర్లంతా అభివృద్ధికి ఓటు వేయాలని అన్నారు..



# తిమ్మక్‌పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** మహిళా మండలి గ్రూపులతో ఎంపీఓ త్రివేద్ అవగాహన సమావేశం
తడి చెత్త పొడి చెత్త నిర్వహణ, సిఎస్‌సి సెంటర్ అభివృద్ధిపై చర్చ గ్రామ పంచాయతీ కేంద్రంలో చలివేంద్రం ప్రారంభం
కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మహిళా మండలి గ్రూపులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామంలో తడి చెత్త -- పొడి చెత్త వేరు చేసే విధానం, పరిశుభ్రత పరిరక్షణ, చెత్త నిర్వహణలో మహిళా సంఘాల పాత్ర, సిఎస్‌సి సెంటర్ ద్వారా గ్రామ సంఘాలను బలోపేతం చేసి లాభాల దిశగా ఎలా తీసుకెళ్లాలనే అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ గుర్రాల లక్ష్మి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో మహిళా సంఘాల భాగస్వామ్యం కీలకమని, ప్రతి ఇంటి నుంచి తడి చెత్త -- పొడి చెత్త వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన గ్రామ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఉప సర్పంచ్ మరియు



పాలకవర్గ సభ్యులు గ్రామ సంఘాలు సమిష్టిగా కృషి చేస్తే తిమ్మక్‌పల్లిని ఆదర్శ గ్రామంగా నిలపవచ్చని పేర్కొన్నారు.
కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు సురేష్, యాదయ్య, యాదగిరి, భానుమతి, లక్ష్మి, లత, స్వర్ణ, గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, రమేష్, సాయిలు, రాజయ్య, లింగం, నవీన్, సీఓ బాలలక్ష్మి, సుజాత, రజిత, సరస్వతి, అరుణ, మౌనిక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో ఎంపీఓ త్రివేద్ గ్రామ ప్రజల




దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీఓ త్రివేణి మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీనివాస్, సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "పరిశుభ్రత -- సేవ -- అభివృద్ధే గ్రామ ప్రగతికి పునాది" అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

# ఇస్రోజీవాడి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం





పాల్గొన్న సర్పంచ్ ఉప సర్పంచ్ స్పెషల్ ఆఫీసర్ షేక్ చాంద్ పాషా ఏఈఓ దేవేంద్ర సీఈవో సతీష్

రైతులకు మద్దతు ధర పారదర్శక కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ రైతులు తమ కష్టార్జిత పంటకు సరైన మద్దతు ధర పొందేందుకు ప్రభుత్వం చేపట్టిన వడ్ల కొనుగోలు కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గ్రామ రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించవచ్చని, మధ్యవర్తుల అవసరం లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సొసైటీ స్పెషల్ ఆఫీసర్ షేక్ చాంద్ పాషా, ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, డైరెక్టర్ పోచయ్య, వార్డు సభ్యులు మల్లీ మనవ్, షేక్ అజిత్, లోకోటి మోహన్రావు, దుబ్బాక సంతోష్, కనకంటి లక్ష్మి, కొత్త బాలమణి, కొప్పుల సాయవ్వ, మాధనీ నవీన్, చేటుకూరి ప్రణీత్, సీఈవో సతీష్, ఏఈఓ దేవేంద్ర, జీపీఓ రవి పాల్గొన్నారు. అలాగే గ్రామ రైతులు అనిల్ రెడ్డి, రాజు, పద్మరెడ్డి, మల్లి గంగయ్య, మదనీ శంకర్, లోకోటి రమేష్ తదితర రైతులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ పంటను గ్రామానికే విక్రయించే అవకాశం కలగడం వల్ల రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు సమయాభావం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.

# ముప్కాల్ లో ఉద్రిక్తత

బస్టాండ్ నిర్మాణం కోసం తరలి వచ్చిన జనం
పోలీసులకు గ్రామస్తులకు మధ్య వాగ్వివాదం
అభివృద్ధి కోసం ఎంత దాకా అయినా పోరాడుతాం





**ముప్కాల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో గురువారం బస్టాండు నిర్మాణం కోసం గ్రామస్తులంతా తరలివచ్చి బస్టాండ్ నిర్మాణం చేపట్టడానికి సిద్ధమవుతుండగా పోలీసులు దాన్ని అడ్డుకోవాలని చూడడంతో ఒక్కసారి అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి దీంతో గ్రామస్తులు అందరూ పోలీసులపైకి మండిపడ్డారు. పోలీసులు బస్టాండ్ నిర్మించడం చట్ట విరుద్ధమని ఇక్కడ నిర్మించకూడదని, నిర్మిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు దీంతో గ్రామస్తులు ఇంటికి ఒకరూ చొప్పున స్వచ్ఛందంగా వచ్చి రోడ్డుపై బైఠాయించారు దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ముప్కాల్ మండల కేంద్రం ఏర్పడిన నాటినుండి ఇప్పటివరకు బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు దీంతో గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామస్తులు అంతా కలిసి గ్రామంలో తాత్కాలిక బస్టాండ్ నిర్మాణం కోసం నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. అయితే గత కొద్ది రోజుల క్రితం బస్టాండ్ నిర్మాణం చేపడుతుండగా పోలీసులు వచ్చి పనులను నిలిపివేశారు ఆగ్రహించిన గ్రామస్తులు గురువారం అందరూ కలిసి బస్టాండ్ ప్రాంతానికి తరలివచ్చారు ప్రయాణికుల కోసం బస్టాండు నిర్మిస్తే పోలీసులు అడ్డుకోవడం ఏంటని దీని వెనుక రాజకీయ నాయకులు ఎవరున్నారని పోలీసులను నిలదీశారు దీంతో అక్కడ కొద్దిసేపు గందరగోళ వాతావరణం నెలకొన్నప్పటికీ పోలీసులు కలుగజేసుకొని సముదాయించే ప్రయత్నం చేశారు గ్రామస్తులు అప్పటికప్పుడే బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టి నిర్మాణాన్ని పూర్తి చేశారు. మండల కేంద్రానికి ప్రతిరోజు సుమారు 20 గ్రామాల నుండి జనాలు వస్తారని వారు నిలబడడానికి కూడా స్థలం లేకపోవడం చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికుల సౌకర్యార్థం ఒక మంచి కార్యక్రమాన్ని చేపడితే కొందరు కావాలని పోలీసులకు కంప్లైంట్ చేసి పనులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధిని అడ్డుకొనేవారు ఎవరైనా సరే వారిని వదిలిపెట్టమని గ్రామస్తులు



హెచ్చరించారు. సుమారు 45 డిగ్రీల ఎండలో వందలాదిగా మహిళలు వచ్చి బస్టాండ్ నిర్మాణంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు యువకులు మహిళలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో నిజామాబాద్ బాలికల జట్టు విజేత

**నిజామాబాద్ రూలర్ ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 30**
డిచ్ పల్లి. 7 వ బెటాలియన్ క్రీడా మైదానంలో జరిగిన 6వ రాష్ట్ర సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీల్లోబాలికల విభాగంలో నిజామాబాదు జట్టు ప్రథమ స్థానం సాధించగా, ద్వితీయ స్థానం నల్లగొండ కైవసమైంది బాలుర రంగారెడ్డి జట్టు ప్రథమ స్థానం హైదరాబాద్ జట్టు ద్వితీయ స్థానం విజయం సాధించాయి ఈ పోటీల ముగింపు కార్యక్రమంలో కమాండెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు జాతీయస్థాయిలో తెలంగాణ జట్టు ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బేస్ బాల్ రాష్ట్ర సెక్రెటరీ శ్వేత గారు గంగ మోహన్ చక్ర, సొప్పరి వినోద్, మౌనిక, కోచ్ అనికేత్ క్రీడాకారులు పాల్గొన్నారు



## పేదింటి పెళ్లికూతురికి అండగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పుస్తె మట్టలు అందజేత



**రాజంపేట ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని రాజంపేట గ్రామంలో మానవతా దృక్పథంతో టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆదర్శప్రాయంగా నిలిచారు. గ్రామానికి చెందిన కీ॥శే॥ రవీందర్ గౌడ్, కృష్ణవేణి దంపతుల కుమార్తె నవ్య వివాహం కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండటంతో కష్టాల్లో పడింది. ఈ నేపథ్యంలో పెళ్లికూతురు తల్లి మరియు కుటుంబ సభ్యులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి సహాయం అందించారు. రాజంపేట గ్రామంలో జరిగిన పెళ్లి కార్యక్రమానికి స్వయంగా హాజరై, పెళ్లికి అవసరమైన పుస్తె మట్టలు అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిళ్ళ అంజన్న, ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమీది మహేష్, మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, జమీల్, చాట్ల వంశీ, క్రిడా అధ్యక్షులు నర్సాగౌడ్, కోటేశ్వర్ రాజశేఖర్, బండారి శ్రీకాంత్, మున్ను, శశి, రాహుల్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం సర్పంచ్ యాదగిరి గౌడ్

రైతులకు మద్దతు ధర



**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో రైతుల సౌకర్యార్థం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, సీసీ గంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామంలోని రైతులు తమ పంటను నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించుకునేలా ఈ కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకు తమ వడ్లను విక్రయించుకోవడానికి ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రైతులు సరైన పత్రాలు, ధాన్యం నాణ్యత ప్రమాణాలతో కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీసీ గంగారెడ్డి మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించుకునేలా గ్రామస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తూకం, నిల్వ, రవాణా వంటి అంశాల్లో పూర్తి సదుపాయాలు కల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు, వ్యవసాయ సిబ్బంది మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు

## ఫిన్లాండ్ సందర్శించిన ఉపాధ్యాయురాలిని అభినందించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 30. (ప్రజాజ్యోతి)** విద్యాశాఖ ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా ఫిన్లాండ్‌ను సందర్శించిన గాంధారి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి భవాని ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అభినందించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు భవాని, ఫిన్లాండ్‌లోని విద్యా విధానం, విద్యారంగ పరిస్థితులను కలెక్టర్‌కు వివరించారు. అక్కడి పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు, మాతృభాషకు ఇచ్చే ప్రాధాన్యత, వృత్తి విద్యకు కల్పిస్తున్న ప్రోత్సాహం గురించి తెలియజేశారు. ఫిన్లాండ్‌లో అమలవుతున్న ఉత్తమ విద్యా విధానాల్లో కొన్నింటినైనా జిల్లాలోని పాఠశాలల్లో అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు వినూత్న విధానాలను అనుసరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, విద్యాశాఖ సమన్వయకర్తలు వేణుగోపాల్, నాగవేందర్ పాల్గొన్నారు.



## పందుల బెడద తో కిస్టాపూర్ గ్రామస్తుల ఆందోళన

బాన్సువాడ ఆర్‌సి, ఏప్రిల్ 30 బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో పందుల స్వైర విహారం తీవ్ర సమస్యగా మారింది. గ్రామంలోని వీధులు, కాలనీలు, ప్రధాన రహదారుల వెంట ఎక్కడ పడితే అక్కడ పందులు సంచరిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురికి కాలువల్లో తిరుగుతున్న పందుల కారణంగా దుర్వాసన వ్యాపించడంతో పాటు దోమలు, క్రిమికీటకాలు విపరీతంగా పెరిగి గ్రామస్థులు రోగాల బారిన పడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు బయటకు రావడానికే భయపడే పరిస్థితి నెలకొంది. రాత్రివేళల్లో సమస్య మరింత తీవ్రమవుతోందని స్థానికులు చెబుతున్నారు. అకస్మాత్తుగా రోడ్లపైకి పందులు రావడం వల్ల ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పందుల సంచారాన్ని నియంత్రించడంతో పాటు గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, మురికి కాలువలను క్రమం తప్పకుండా శుభ్రపరచాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కిష్టాపూర్ గ్రామ ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.



# ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా జిల్లావ్యాప్తంగా భరోసా

బృందం విస్తృత అవగాహన సదస్సులు

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 30. (ప్రజాజ్యోతి)**
రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక '99 రోజుల ప్రజా పాలన కార్యాచరణ ప్రణాళిక'లో భాగంగా జిల్లా పోలీస్ యంత్రాంగంలోని భరోసా బృందం జిల్లావ్యాప్తంగా పలు కీలక ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. దోమకొండలోని విలేజ్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (ఎస్ హెచ్జి) సభ్యులకు, ఉపాధి హామీ కార్మికులకు, అంగన్వాడీ టీచర్లకు, అలాగే దోమకొండ బస్టాండ్‌లో ఈ సదస్సులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో భరోసా బృందం సభ్యులు పాల్గొని ప్రజలు, ఉద్యోగులు, గ్రామస్థులు మరియు విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.
ప్రధానంగా లింగ సమానత్వం, భరోసా కేంద్రం అందించే ఉచిత సేవలు, గృహ హింస రకాలు మరియు పోక్సో (ఫోక్సో) చట్టంపై వివరించారు. అలాగే పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోష్ యాక్ట్ --2013) మరియు సంస్థల్లో ఉండే అంతర్గత ఫిర్యాదుల కమిటీలు (ఐసీసీ/ఎల్ సి సి) పనితీరుపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా




ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి వేదికల్లో అపరిచితుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్టులను అంగీకరించవద్దని భరోసా బృందం సూచించింది. ఫోటో మార్ఫింగ్, సైబర్ బెదిరింపులు లేదా ఆన్‌లైన్ మోసాలకు గురైన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఆపద సమయాల్లో షీ టీమ్స్ (షీ టీమ్స్) సహాయం కోరాలని సూచిస్తూ 1098, 112 మరియు డయల్ 100 వంటి అత్యవసర నంబర్ల ప్రాముఖ్యతను వివరించారు. భరోసా కోఆర్డినేటర్ శ్రీమతి కవిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా పాల్గొన్నారు. మహిళలు మరియు పిల్లల భద్రతపై సమాజంలో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని వారు తెలిపారు.

# పదవ తరగతిలో ప్రతిభ చాటిన శ్రీజకు ఎస్సై అనిల్ రెడ్డి సన్మానం

**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 30:**
కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతూ, ఇటీవల విడుదలైన ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని శ్రీజను కమ్మర్‌పల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ అనిల్ రెడ్డి గురువారం సన్మానించారు.
?పదవ తరగతిలో శ్రీజ 565 మార్కులు సాధించి పాఠశాలకు మరియు మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ రెడ్డి విద్యార్థినిని శాలువాతో



సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.
ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ
"ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని శ్రీజ నిరూపించింది. మిగిలిన విద్యార్థులకు కూడా శ్రీజ ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించి, సమాజానికి మంచి సేవలు అందించాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట రవి, శ్రీజ తండ్రి నవీన్ పాల్గొన్నారు.

# బాల్కొండ మండల కేంద్రంలో బస్ స్టెల్లర్ గురించి గ్రామ సర్పంచి కి వినతి పత్రం అందజేసిన గ్రామ యువకులులి

**ప్రజా జ్యోతి, బాల్కొండ :** బాల్కొండ నియోజకవర్గం కేంద్రమైన బాల్కొండ మండల కేంద్రంలో సరైన బస్ స్టెల్లార్ లేక చాలామంది విద్యార్థి, విద్యార్థినులు గ్రామ ప్రజలు ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు,ఉద్యోగులు మరియు సామాన్య ప్రజలు నిజామాబాద్,ఆర్మూర్,నిర్మల్ మరియు ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు.అయితే, గ్రామంలోని ప్రధాన బస్సు స్టాప్ వద్ద ప్రయాణికుల కొరకు సరైన బస్సు షెల్టర్ లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా వేసవిలో ఎండకు,వర్షాకాలంలో వానకు తడుస్తూ రోడ్డుపైనే వేచి ఉండాల్సి వస్తోంది.వృద్ధులు మరియు చిన్న పిల్లల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. కావున,దయచేసి మీరు స్పందించి,గ్రామీణ అభివృద్ధి నిధుల నుండి లేదా ఎమ్మెల్యే నిధుల నుండి తక్షణమే బస్సు షెల్టర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని బాల్కొండ సర్పంచ్ గండ్ల రాజేష్ గారిని వినతి పత్రం ద్వారా తోట నవీన్ కుమార్ మరియు అనికేష్ పవన్ విన్నవించుకోగా,సర్పంచ్ గాండ్ల రాజేష్ సానుకూలంగా స్పందించి గత పాలక సమావేశంలో ఈ యొక్క విషయము తీర్మానించాము.త్వరలో పని ప్రారంభిస్తాం అని తెల్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాల్కొండ ఉపసర్పంచ్ రాజేందర్ కూడా పాల్గొన్నారు.





## పోతంగల్ ప్రభుత్వ పాఠశాలకు గౌరవం తెచ్చిన వేదశ్రీ

**కోటగిరి, ప్రజా జ్యోతి , ఏప్రిల్ 30** పోతంగల్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కే. వేదశ్రీ 567 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్ గా నిలిచి పాఠశాలకు గౌరవం తీసుకువచ్చింది. ఈ విషయాన్ని మండల విద్యాధికారి ఎల్. శంకర్ వెల్లడించారు. సాధారణ కుటుంబానికి చెందిన వేదశ్రీ క్రమశిక్షణతో కష్టపడి చదువుతూ ఈ అద్భుత విజయాన్ని సాధించడం గమనార్హం. ఆమె తండ్రి లాలయ్య తన కూతురు సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. వేదశ్రీ విజయం పాఠశాల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఈ ఫలితం స్పష్టంగా చూపిస్తుందని. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానికులు వేదశ్రీని అభినందించి, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఎండ తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి మండల వైద్యాధికారి వినీత్ రెడ్డి

**ఎడపల్లి ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)**
ఎడపల్లి మండలంలో రోజురోజుకీ ఎండ తీవ్రత పెరుగుతూ వడగాలులు ఎక్కువగా వీస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ వినీత్ రెడ్డి సూచించారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎండదెబ్బ తగిలి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉన్నందున తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు. ప్రత్యేకంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అవసరం లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తలకు గుడ్డ లేదా టోపీ ధరించి వెళ్లాలని సూచించారు. అలాగే ఎక్కువగా నీరు, చల్లని పానీయాలు, మజ్జిగ, కొబ్బరి నీరు సేవించాలని శరీరంలో నీటి లోపం రాకుండా చూసుకోవాలని చెప్పారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు. తలనొప్పి, తిమ్మిరి, వాంతులు, అధిక అలసట వంటి లక్షణాలు కనిపించినప్పుడు



నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు. మండల ప్రజలు ఈ సూచనలు పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యాధికారి వినీత్ రెడ్డి కోరారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానంలి




**ప్రజా జ్యోతి, బాల్కొండ** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన బాల్కొండ కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులను గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ విగ్నేశ్వర్ మాట్లాడుతూ, పదో తరగతి ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల కీర్తిని ఇనుమడింపజేశారని కొనియాడారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయకర్తన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని డైరెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మానాల మోహన్ రెడ్డి

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** ఏర్గట్ల మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు ఆత్మీయ, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన బద్దం లింగారెడ్డి తండ్రి బద్దం గంగారెడ్డి మృతి చెందడంతో



వారి నివాసానికి వెళ్లి లింగారెడ్డితో సహా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పార, కాంగ్రెస్ కార్యకర్త కల్లెడ పురుషోత్తం వాల్ల నానమ్మ ఇటీవలే మరణించడం తో వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు ఈ కార్యక్రమంలో మనాల మోహన్ రెడ్డి వెంట రెండ్ల రమేష్,నాగేంద్ర నగర్ సర్పంచ్, రంజిత్, రవి రెడ్డీ, అశ్వాక్ బాయ్, ఎండీ మునీర్,బలే శ్రీనివాస్,రఫీ, సంజీవ్,దొబ్బల మహేష్, జంగల గణేష్,రాకేష్,నందు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 30. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (మే 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు,




ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ద

## చౌట్ పల్లిలో వైభవంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం: పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య

మండలం లోని చౌట్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలెపు నర్సయ్య గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల



సంక్షేమానికి కట్టుబడి ఉందని, కులమత వివక్ష లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నిజం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, త్వరలోనే సొంత స్థలం లేని వారికి కూడా ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి ఇళ్లు మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకెట రవి, కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్, నాయకులు బాలయ్య, తెడ్డు రమేష్, అలాగే చౌటుపల్లి గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజామాబాద్ రూలర్ నియోజకవర్గ ప్రజాపాలన- ప్రగతిని వేదిక సమావేశంలి

నిజామాబాద్ రూరల్( ప్రజా జ్యోతి ) నిజామాబాద్ రూలర్ డిచ్పల్లి మండలంలో తేదీ 02/05/2026. శనివారం రోజున జీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ఈరోజు నియోజకవర్గ ప్రజాపాలన ప్రగతి నివేదిక సమావేశం జరుగుతుంది ముఖ్య అతిథులుగా డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి గారు నిజాంబాద్ రూలర్ నియోజకవర్గం హాజరవుతారని ఈ కార్యక్రమంలో నిజాంబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు ఇట్టి సమావేశానికి అందరూ తప్పనిసరిగా హాజరు



కాగలరని నిజాంబాద్ రూలర్ ప్రత్యేక అధికారి / రాజస్వి మండల అధికారి తెలియ చేశారు

# రికార్డు అసిస్టెంట్ లకు అవకాశాలు కల్పించాలి

రికార్డు అసిస్టెంట్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవీందర్

**రామారెడ్డి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ ప్రభుత్వం జూనియర్ అసిస్టెంట్ స్కేలు జీతం పొందుతున్న జీపీవో లకు మాత్రమే ప్రమోషన్లు కల్పిస్తూ జీవో 74ను జారీ చేసింది. అయితే, ఈ జీవో లో సవరణ ఆమెండమెంట్ చేసి, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ ఒ ఎస్ పదవుల నుండి జీపీవో లుగా విధులు నిర్వహిస్తున్న వారికి కూడా ప్రమోషన్లలో సమాన అవకాశాలు కల్పించాలని రికార్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఉద్యోగుల న్యాయమైన హక్కు కాబట్టి, ప్రభుత్వం తక్షణమే ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. జిపిఓలకు తమ సొంత నియోజకవర్గంలో కాకుండా పక్క నియోజకవర్గంలో డ్యూటీ చేయాలని ఉన్న నిబంధన వల్ల అనేక మంది ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి పక్కా మండలంలో అందుబాటులో ఉన్న మండలాలలో ఉద్యోగాలు చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించాలని కోరారు. వెంటనే ప్రభుత్వం స్పందించి తమ గోడును విని తమకు న్యాయం చేయాలని కోరారు.



# మూడు దశాబ్దాల పోలీసు సేవలకు ఘన వీడ్కోలు






పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలి

అదనపు ఎస్పీ కే. నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పదవీ విరమణ కార్యక్రమం

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 30. (ప్రజాజ్యోతి)**
పోలీసు వ్యవస్థలో దీర్ఘకాలంగా నిస్వార్థ సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ జి. ప్రతాపరెడ్డి వీడ్కోలు కార్యక్రమం గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జిల్లా అదనపు ఎస్పీ కే.నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు సేవలో మూడు దశాబ్దాలకు పైగా కృషి చేసి ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమించడం గర్వకారణమని తెలిపారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ విధులు నిర్వర్తించిన ప్రతాపరెడ్డి సేవలు శాఖకు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన జి. ప్రతాపరెడ్డి సుమారు 35 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని, సేవలు వెలకట్టలేనివని అధికారులు అభినందించారు. విధుల పట్ల చూపిన నిబద్ధత, అంకితభావం యువ పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ప్రతాపరెడ్డి ని మరియు వారి సతీమణిని శాలువా, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ అనంతరం వారు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ మధుసూదన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సంతోష్, పోలీసు సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొని కరతాళ ధ్వనుల మధ్య వీడ్కోలు పలికారు.

# జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం

నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 30. (ప్రజాజ్యోతి)**
గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశం మందిరం లో అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు 252 జి ఓ ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా అర్హులైన జర్నలిస్టులకు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరగాలని తెలిపారు. ఈ సందర్భంగా అక్రిడిటేషన్ కొరకు దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలించి, ఈ నెల 30 వరకు ముగియనున్న అక్రిడిటేషన్ కాలపరిమితిని వచ్చే నెల మే 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి పి ఆర్ ఓ, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# జిల్లా విద్యారంగంలో చరిత్ర సృష్టించిన ధర్మారావుపేట జడ్పీ హైస్కూల్

100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

పదో తరగతి ఫలితాల్లో మండలం లో విద్యార్థుల అద్భుత ప్రతిభ

అభినందించిన గ్రామ సర్పంచ్ ఉమర్

**సదాశివనగర్, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట జిల్లా పరిషత్ హై స్కూల్ పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో అసాధారణ ప్రతిభ కనబరచి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచి విద్యారంగంలో సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రభుత్వ పాఠశాలలలో అగ్రస్థానాన్ని దక్కించుకుంటూ జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఈ పాఠశాలకు చెందిన ప్రతిభావంతురాలు కే. అలేఖ్య 600కి 566 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకొని పాఠశాల ఖ్యాతిని మరింత ఎత్తుకు తీసుకెళ్లింది. అదేవిధంగా మరో విద్యార్థిని అలేఖ్య 600కి 558 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించగా, జి. సంశిత 600కి 542 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచి పాఠశాల విజయగాథలో మరో మైలురాయిని నమోదు చేసింది.
ఈ ఫలితాలతో ధర్మారావుపేట జడ్పీ హైస్కూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో నెంబర్ వన్ స్థానం సంపాదించి గ్రామీణ ప్రభుత్వ విద్యాసంస్థల ప్రతిష్ఠను పెంచింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా అవకాశాలు కల్పిస్తే ప్రతిభలో ఎవరికి తీసిపోరని ఈ విజయంతో మరోసారి రుజువైంది.
పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాఠశాలకు చేరుకుని విద్యార్థులను ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచుతూ ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. “ధర్మారావుపేట పేరు జిల్లాలో మార్మోగేలా చేసిన విద్యార్థులకు మా గ్రామం ఎప్పటికీ రుణపడి ఉంటుంది” అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ విజయంతో ధర్మారావుపేట గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. గ్రామ ప్రజలు పాఠశాల అభివృద్ధికి మరింత తోడ్పాటునిస్తామని హామీ ఇచ్చారు.





## మాటతప్పిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే నిరసిస్తూ మాజీ వార్డు సభ్యుడు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

**సదాశివనగర్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**
మాస్టర్ ప్లాన్ లోని ఇండస్ట్రియల్ జోన్ ఎత్తివేస్తానని ఎన్నికల ముందు మాట ఇచ్చి ఏనాడూ అసెంబ్లీలో ప్రశ్నించని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. తీరును నిరసిస్తూ అడ్లూరు ఎల్లారెడ్డి మాజీ వార్డు సభ్యుడు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి. అలియాస్ (అబ్బు రెడ్డి) ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. కు తన రాజీనామా పత్రాన్ని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఓట్ల కోసం మాస్టర్ ప్లాన్ జీవోను రద్దు చేస్తానని ప్రగల్భాలు పలికిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మాట తప్పారు అన్నారు. ఈ విషయమై ఎన్నిసార్లు ఎమ్మెల్యే కు విన్నవించిన పెడచెవిన పెడుతున్నారన్నారు . ఓట్ల కోసం ఎమ్మెల్యే తాను గెలవడానికి ఈ మాస్టర్ ప్లాన్ ఇండస్ట్రియల్ జోన్లను రద్దు చేస్తానని కపట ప్రేమ చూపించారన్నారు. అడ్లూరు ఎల్లారెడ్డి సాక్షిగా ఎన్నికల ప్రచార సమయంలో తాను గెలిస్తే జీవో రద్దు చేస్తానని హామీ ఇచ్చి ఏనాడు మాస్టర్ ప్లాన్, ఇండస్ట్రియల్ జోన్ రద్దు పై అసెంబ్లీలో చర్చించని ఎమ్మెల్యే తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేకు చిత్త శుద్ధి ఉంటే ఇండస్ట్రియల్ జోన్ ఎత్తివేసి జీవో అందజేయలన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ఎమ్మెల్యే రైతుల పాలిట శాపంగా మారారని, ఎమ్మెల్యే తీరు మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేకు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు.





## చౌట్ పల్లిలో వైభవంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం: పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య



మండలం లోని చౌట్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలెపు నర్సయ్య గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, కులమత వివక్ష లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నిజం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, త్వరలోనే సొంత స్థలం లేని వారికి కూడా ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి ఇళ్లు మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకెట రవి, కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్, నాయకులు బాలయ్య, తెడ్డు రమేష్, అలాగే చౌటుపల్లి గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



**రాజంపేట ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** రాజంపేట, గురువారం: రాజంపేట ఉప మండల హిందూ సమ్మేళన సమితి నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇట్టం చిన్న సిద్ధరాములు, గౌరవ అధ్యక్షులుగా బల్ల ఆంజనేయులు అనిల్, ఇట్టం పెద్ద సిద్ధరాములు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గుర్రాల రమేష్, ఉపాధ్యక్షులుగా పిట్ల శ్రీను, సుమన్ చారి, కొత్తిమీర్కర్ వంశీ, వినయ్, కొప్పుల నరేష్, గుర్రాల ప్రణయ్ ఎంపికయ్యారు. కోశాధికారులుగా దగ్గారి నరేష్, పిట్ల నరేష్ బాధ్యతలు స్వీకరించగా, కార్యదర్శులుగా గొల్ల రమేష్, గంగిరెడ్డి ప్రభాకర్, అన్వేష్, కుమ్మరి శేఖర్, జింక భాస్కర్, జోగిపేట రాంరెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గడ్డమీద స్వామి, గట్టు నవీన్, పొగకు సాయి కృష్ణ, కొప్పుల వినయ్ ఎంపికయ్యారు.

## జింకను కాపాడిన అటవీ అధికారులు




**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి);** దారి తప్పి గ్రామంలోకి వచ్చిన జింకను అటవీ శాఖ అధికారులు కాపాడారు. అటవీ శాఖ అధికారుల వివరాలు ప్రకారం.... మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలోకి దారితప్పి వచ్చిన జింకను ఊర కుక్కలు వెంబడించి గాయపరచడంతో సమాచారం అందుకున్న అధికారులు జింకను పశువైద్యశాల తరలించి వైద్యం అందించారు. అనంతరం జింకను పోచారం అభయారణ్యంలో వదిలివేసినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.

## తడి హిప్పర్గలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**బిచ్కుంద ఏప్రిల్ 30 (ప్రజ్యాజ్యోతి )**
మద్నూర్ మండల కేంద్రంలోని తడి హిప్పర్గ గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయ శాస్త్రజ్ఞుడు, 135వ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ ఆశయాలను ప్రజలకు తెలియజేశారు. నీలి జెండాలతో యువత నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిందని, ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. విద్య, ఐక్యత, స్వాభిమానం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్. అశ్విని సుదర్శన్. కంకర్నె.అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దొండిబా ఆర్ ఎం పి. ఉప సర్పంచ్ అంజలి ప్రలాడ్ సూర్యవంశీ., వార్డు సభ్యులు విశ్వజిత అల్లంవార్ , పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడే "మేడే" ప్రపంచ కార్మిక దినోత్సవం





**రామారెడ్డి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**

ప్రపంచ కార్మిక దినోత్సవం.. పోరాడితే పోయేదేమీ లేదంటూ. బానిసత్వం, వెట్టిచారికికి వ్యతిరేకంగా, శ్రమదోపిడీని ఎదురిస్తూ కార్మిక లోకం కీలక హక్కులు సాధించుకున్న దినం మే డే. శ్రమకు తగిన గుర్తింపు, సరైన వేతనం, రోజుకు 8 గంటల పని హక్కును కార్మికులు పోరాడి సాధించుకున్న " మే 1" ని ఇండియా సహా వందలాది దేశాలు ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకొంటాయి.

**మే 1అంటే 'మేడే'....!**

దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. అమెరికాలో మాత్రం ప్రస్తుతం దీన్ని 'లాయల్టీ డే'గా వ్యవహరిస్తున్నారు. ఇండియా సహా చాలా దేశాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు.కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేకున్నా 1886లో అమెరికాలోని షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు.

**కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం....!**

నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారు. దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్‌లో చాలామంది ప్రదర్శన నిర్వహించారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు.మానవుడు చక్రం కనిపెట్టడం నాగరికత మార్పునకు, కాల క్రమంలో పారిశ్రామికీకరణకు దారితీయగా, కార్ల్ మార్క్స్ శ్రమదోపిడీని నిర్వచించిన తర్వాత కార్మిక పోరాటాలు, హక్కుల స్పృహ క్రమంగా పెరుగుతూ వచ్చాయి. 'ప్రపంచ కార్మికులరా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప..' అని ఎలుగెత్తి చాటాడు కార్ల్ మార్క్స్..!

కార్ల్ మార్క్స్ నినాదం...!

పోరు నినాదమై ప్రపంచ కార్మికులను ఆకర్షించింది. ఇదే స్ఫూర్తితో 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు శ్రమశక్తికి తగిన గుర్తింపు, పనికి తగిన వేతనం, పనిగంటల తగ్గింపు డిమాండ్‌తో పారిశ్రామికవేత్తలపై తిరగబడ్డారు. రోజుకు 18 గంటలు,16 గంటలు పని చేయలేమని, బానిసత్వంతో బతకలేమని నినదించారు. ఈ పోరాటంలో నాటి పెట్టుబడిదారి (యజమాని) వర్గం కొందరు వందలాది మంది కార్మికులను పొట్టనపెట్టుకున్నది. ఈ పోరాటం తర్వాతే ప్రపంచ కార్మికులు రోజుకు 8 గంటల హక్కును సాధించుకున్నారు.

**1889 నుంచి 1890 వరకు...!**

అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి. నాటి అమరుల త్యాగానికి ప్రతీక 'మే డే'. ఏటా మే 1వ తేదీన ""ప్రపంచ కార్మికుల దినోత్సవం" జరుపుకుంటున్నాం. కాలక్రమంలో ప్రపంచవ్యాప్తంగా మే డే స్వరూపం మారుతూ వచ్చింది. అనేక దేశాల్లో ఆ రోజున పోరాటాలూ, నిరసన ప్రదర్శనలూ చేపట్టడం పరిపాటైంది.

**1900 నుంచి 1920 వరకూ..!**

యూరప్‌లో ప్రభుత్వ, ధనిక వ్యాపారుల దోపిడీని ఎండగడుతూ సోషలిస్టు పార్టీల ఆధ్వర్యంలో మే1న నిరసన ప్రదర్శనలు జరిగేవి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో మే డే నాడు యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టేవారు. తరవాతి దశకాల్లో మే 1ని నాజీల వ్యతిరేక దినోత్సవంగా జరిపేవారు.రెండో ప్రపంచ యుద్ధం తరవాత యూరొపియన్ దేశాల్లో మే1ని సెలవు దినంగా పాటించడం మొదలుపెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి రావడం మొదలయ్యాయి.

**అటు సంక్షేమ పథకాల అమలుతో పాటు నిరసన...!**

కార్యక్రమాలకూ మే 1 వేదికగా మారింది. వేర్వేరు దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థపై నిరసన ప్రదర్శనలు కూడా ఆ రోజునే మొదలయ్యాయి. అనేక ఇతర కార్మిక ఉద్యమాలూ మే డే నాడే ప్రాణం పోసుకున్నాయి.భారత్‌లోని కొన్ని రాష్ట్రాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు. ట్రేడ్ యూనియన్లు ఇదే రోజున ధర్నాలతో పాటు ర్యాలీలు, ఇతర ప్రదర్శనలనూ చేపడతాయి. కార్మికుల పని వాతావరణంతో పాటు వేతనాలూ మెరుగవ్వాలన్నది చాలాకాలంగా లేబర్ యూనియన్ల ప్రధాన డిమాండ్‌గా మారింది. అందుకే కారల్ మార్క్ ప్రపంచ కార్మికులారా ఏకంకండి బానిస సంకెళ్ల విముక్తికై శ్రమించి ఏ కతాటిపై తరిమికొట్టే ఆయుధం ఒక కార్మిక శక్తి మాత్రమే ఉందని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత కారల్ మార్క్ కు దక్కింది.

# పల్లె దావకాన ప్రారంభించిన ఎమ్మెల్యే





**అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ వెల్లడి**

**సదాశివనగర్, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)**

ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని లబ్ధిదారులు ఎక్కడ ఎవరికి రూపాయి ఇవ్వద్దని ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావు. వెల్లడించారు. గురువారం సదాశివనగర్ మండలంలో జరిగిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించారు. అదనంగా రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అడ్లూర్ ఎల్లారెడ్డి లో వైద్య సేవలు, తాగునీటి,కరెంటు స్తంభాల సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. హెల్త్ సెంటర్ ప్రారంభంతో గ్రామ ప్రజలకు సమీపంలోనే ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, పిల్లలకు ఇది ఎంతో ఉపయుక్తంగా మారిందన్నారు. ఇప్పటివరకు చిన్న అనారోగ్య సమస్యలకే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండగా, ఇప్పుడు అదే సేవలు గ్రామంలోనే పొందే అవకాశం కలిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రధానమని పేర్కొన్నారు. అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని బీసీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం రెండు బోర్‌వెల్లు తవ్వించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న పాత ఐరన్ విద్యుత్ స్థంభాల స్థానంలో సిమెంట్ స్థంభాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎడ్ల నర్సింలు ఏఎంసీ చైర్మన్ సంగ్యా నాయక్, సి డి సి చైర్మన్ మొహమ్మద్ ఇర్షాదుద్దీన్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బొంబోతుల లింగాగౌడ్, ఉప సర్పంచ్ పయ్యావుల గంగాధర్, మాజీ సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి. మాజీ వైస్ ఎంపీపీ లు గాదారి శ్రీనివాస్ రెడ్డి. నోముల రూపేందర్ రెడ్డి. సీనియర్ నాయకులు సురేందర్ రాథోడ్. శంకర్ నాయక్. పంచాయతి రాజ్ డి ఈ బాల్ లింగం, పి ఆర్ ఏ ఈ సురేష్ కుమార్. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత






**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):**

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘ కార్యదర్శి సాయిబాబా బహుమతులను చేశారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రాంణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పది ఫలితాల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు, కాలేజ్ బ్యాగ్, సర్టిఫికెట్ ఫోల్డర్, ఆక్స్ఫర్డ్ డిక్షనరీ లు విద్యార్థులకు బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలియజేస్తూ ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, ఉత్తీర్ణలైన విద్యార్థి విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మీరు కోరుకునే ఉన్నత స్థితికి చేరాలని కోరుకుంటూ విద్యార్థులకు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

మండల టాపర్ విద్యార్థికి ఆర్థిక సహాయం...

పదవ తరగతి పరీక్షా సమయంలో తన తండ్రిని కోల్పోయిన బాధను దిగమింగుకొని పరీక్షకు హాజరై,పది ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచినా శ్రీదీప్‌కు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తండ్రి మరణంతో ఏర్పడిన శూన్యాన్ని అధిగమించడంలో శ్రీదీప్ చూపిన ధైర్యాన్ని, మనోధైర్యాన్ని ఆయన అభినందించారు. ఇకముందు ఈ విద్యార్థికి అన్ని విధాలా సహాయం సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మందిరం వార్షికోత్సవానికి ఆహ్వానం




**గాంధారి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో నిర్వహించనున్న శివ భక్త మార్కండేయ మందిరం ప్రథమ వార్షికోత్సవానికి స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మందిర కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఇదే సమయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. దీనిపై సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ మండల అధ్యక్షుడు గుంటుకు అశోక్, గౌరవాధ్యక్షుడు బండి రాజు, అధ్యక్షుడు క్యాతం కృష్ణ, ఉపాధ్యక్షుడు సామల రాజు, కోశాధికారి తాటిపాముల శివ, కార్యదర్శులు సామల విజయ్, కొమ్ముల సంజువ్, ఎనుగందుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సహాయం కోసం ఎదురు చూస్తున్న కుటుంబం

పంచాయతీ కార్మికుని కుమారుడు పదిలో ఘనవిజయం

తండ్రి పంచాయతీ కార్మికుడు,తల్లి మతిస్థిమితం



**సదాశివనగర్, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామానికి చెందిన కూతురు సంగమేశ్వర్. కు ముగ్గురు కుమారులు పెద్ద కుమారుడు సుదర్శన్. తినడానికి తిండి లేక వండి పెట్టనీకి అమ్మలేక తండ్రి సంగమేశ్వర్. మర్కల్ గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్మికునిగా పనిచేస్తూ వచ్చిన డబ్బులతో పిల్లల్ని పోషించేవాడు. ఉదయం పూట పంచాయతీ పనులలో బిజీగా ఉండగా పొట్ట కూటి కోసం జీవనం సాగించగా పిల్లలకు వంట వార్పు చేసి బడికి పంపే భార్య లేక తెలిసిన వారి తో పిల్లలకు ఆకలి తీర్చుతూ బడికి పంపసాగాడు. తెలిసిన వారితో చిన్నపాటి హాస్టల్లో ఉప్పలవాయి ఎస్సీ హాస్టల్లో చేర్పించగా జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ పాఠశాల ముగిశాక హాస్టల్ కు చేరుకొని తిరిగి యధావిధిగా ఉదయం స్కూలుకు సాయంత్రం హాస్టల్ కు వస్తూ చదువు సాగించగా దసరా,సంక్రాంతి సెలవులకు స్నేహితులు వారి తల్లిదండ్రులు ఇంటికి తీసుకు వెళుతుంటే మా తండ్రి తీసుకెళుతాడో లేదో అంటూ బిక్కుబిక్కుమంటూ గేటు పట్టుకొని ఏడ్చే వాడు సుదర్శన్. కుటుంబ పరిస్థితిని చెబుతూ తండ్రి నీ ఎదుగుదలకు నేను కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాను ఇక్కడ ఉండి చదువుకుంటే బాగుంటుందని మొదటి కుమారుని హాస్టల్లో చేర్పించగా ఏమీ లెక్క చేయకుండా అర కొర స్థితిలో ఉంటూ సుదర్శన్ ఎట్టకేలకు బుధవారం వెలువడిన 10 ఫలితాల్లో 10 పాసై ఘన విజయంతో 416 మార్కులు సాధించాడు. పదవ తరగతి ముగిశాక ఇంటివద్ద తిండికి తిప్పలు వేసుకోనికి బట్టలు సరిగ్గా లేక పిల్లల్ని తెలిసిన వారి సహాయంతో పాత బట్టలతో పిల్లల జీవితాన్ని కొనసాగిస్తున్నారు. పిల్లలకి కడుపునిండా తిండి లేక మా నాన్న ఎప్పుడు వస్తాడు అంటూ దర్వాజా పట్టుకొని ఎదురు చూసే ముగ్గురు కొడుకులు దిక్కుతోచని స్థితిలో ఏమి చేయాలో తెలియక వంట పాత్రలో అన్నం లేక బిక్కుబిక్కుమంటున్న పంచాయతీ కార్మికుని కుమారులు మనసున్న మా రాజులు నా పిల్లల పరిస్థితి కై పొట్ట కూటికోసం,బట్టల కోసం మీరు వీలైనంతగా నా కుమారులకు సహాయం చేస్తారని కోరుకుంటున్నాను. 9490648504 నంబర్ కు ఫోన్ పే చేసి పంచాయతీ కార్మికుని పిల్లల్ని ఆదుకుంటారని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. ఫోన్ పే చేసే పంచాయతీ కార్మికుని తండ్రి పేరు సంగమేశ్వర్. కు వీలైనంత ఫోన్ పే చేసి ఆదుకోవాలని కోరుచున్నాను.

## యాక్షన్ మోడ్ లోకి కేటీఆర్


హైదరాబాద్

రంగంలోకి కేటీఆర్.. ఫస్ట్ స్టెప్‌లోనే సంచలన నిర్ణయం! బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్పగిస్తున్నట్టు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగంలోకి దిగిపోయారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్పగిస్తున్నట్టు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగంలోకి దిగిపోయారు. రాష్ట్ర స్థాయి కమిటీని అలానే ఉంచి.. జిల్లా, మండల స్థాయి కమిటీలను వెంటనే రద్దు చేశారు. ఇదేసమయంలో తన విచక్షణ మేరకు కీలక నేతలను ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో తొలి అడుగుగా.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)పై కేటీఆర్ దృష్టి పెట్టారు. దీనిలో జరిగే అవకతవకలను గుర్తించే బాధ్యతను మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్‌కు అప్పగించారు.హైదరాబాద్, సికింద్రాబాద్‌లో చేపట్టిన సర్ ప్రక్రియలో అధికార పార్టీ కాంగ్రెస్, బీజేపీలు చేతులు కలిపే ప్రమాదం ఉందని.. బీఆర్ ఎస్ అనుకూల ఓట్లను తొలగించే అవకాశం ఉందని కేటీఆర్ అంచనా వేశారు. ఈ క్రమంలో నకిలీ ఓట్లు, దొంగ ఓట్లను గుర్తించడం తోపాటు.. బీఆర్ ఎస్ అనుకూల ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించకుండా చూడాలని తలసానికి కేటీఆర్ సూచించారు. దీనికి సంబంధించి పార్టీ తరఫున కార్యకర్తలను నియమించుకుని పర్యవేక్షించే అవకాశం ఆయనకు కల్పించారు. ఏ ఒక్క బీఆర్ ఎస్ సానుకూల ఓటు కూడా పోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు.గత ఏడాది జరిగిన.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలో బీఆర్ ఎస్ అనుకూల ఓట్లను తొలగించారని.. అందుకే తాము నష్టపోయామని చెప్పారు. ఈ నేపథ్యంలో గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని సర్ ప్రక్రియను అత్యంత నిశితంగా పరిశీలించాల ని సూచించారు. అదేవిధంగా రాబోయే ఎన్నికలపైనా కేటీఆర్ ముందస్తుగానే సమీక్షలు నిర్వహించారు. ఏయే నియోజకవర్గాల్లో ఏమేరకు సానుకూలత ఉందన్న విషయాన్ని ఆరా తీశారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. ప్రజల మధ్య ఉండే నాయకులే గుర్తింపు ఉంటుందని తేల్చేశారు. తన సోదరి కవిత రాజకీయాలు.. ఆమె పెట్టుకున్న టీఆర్ ఎస్ పార్టీపైనా కేటీఆర్ నర్మగర్భంగా మాట్లాడారు. కొత్త పార్టీ అని పిలుస్తూ.. "కొత్త పార్టీలపై ఎవరూ స్పందించొద్దు. సమయం, సందర్భం చూసుకుని కేసీఆర్ సర్ స్పందిస్తారు. అప్పటి వరకు ఓపికగా ఉండండి.

# తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపట్టే

# కార్యాచరణ వేగవంతం

**హైదరాబాద్ :** తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపట్టే కార్యాచరణ వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి తో పాటు నీటి పారుదల శాఖకు చెందిన సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎంత ఎత్తున నిర్మించాలి, ఎంత ఎత్తులో నిర్మిస్తే ఎంత నీటిని వినియోగించుకునే వీలుందని సమావేశంలో అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు.ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే దాదాపు 11 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, కొన్ని ప్రాంతాల్లో కాల్వల నిర్మాణం కూడా జరిగింది. 71.5 కిలోమీటర్ల మేరకు కెనాల్ వర్క్ జరిగిందని అధికారులు వివరించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే కనీసం 100 టీఎంసీల నీటిని వినియోగించుకునే వీలుంటుందని, తెలంగాణ ప్రయోజనాలు నెరవేరుతాయని సూచించారు. ఇప్పటికే పూర్తయిన నిర్మాణాల న్నిటిని సద్వినియోగం చేసుకునేందుకు 150 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మించాలని నిపుణులు సూచించారు.గతంలో జరిగిన చర్చల ప్రకారం మహారాష్ట్ర 148 మీటర్ల ఎత్తు నిర్మించేం దుకు అంగీకరించిందని, 152 మీటర్ల ఎత్తు నిర్మిస్తే మహా రాష్ట్ర పరిధిలో ముంపు ప్రభావం ఉంటుందని మధ్యేమార్గంగా 150 మీటర్ల ఎత్తు నిర్మిస్తే తక్కువ ఖర్చుతో నీటిని తీసుకునే వీలుందని ఇంజనీరింగ్ నిపుణులు సూచించారు.తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపడితే ఆదిలాబాద్‌తో పాటు తెలంగాణలో మెట్ట ప్రాంతాల రైతులకు సాగు, తాగు నీటిని



అందించవచ్చని, అలాగే, తక్కువ ఖర్చుతో గ్రావిటీపై శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు నీటిని తరలించేందుకు వీలుంటుందని ముఖ్యమంత్రి చెప్పారు.ప్రాజెక్ట్ ప్రాధాన్యత దృష్ట్యా వెంటనే మహారాష్ట్రతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని, ఎక్కడైనా ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.మహారాష్ట్రలో బీజేపీ అధికారంలో ఉన్నందున ఆ ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి వెంటనే లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి సూచించారు.తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మించాల్సిన అవసరం ఉన్నందున మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కిషన్ రెడ్డి కి తెలంగాణ రైతుల తరఫున కూడా విజ్ఞప్తి చేయాలని చెప్పారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అవగాహన సదస్సు

**సిద్దిపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మహిళా భద్రత మరియు గృహ హింస నివారణపై గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుషాల్కర్ మరియు అడిషనల్ డీసీపీ ఏఆర్ సుభాష్ చంద్రబోస్ హాజరయ్యారు. సదస్సులో ముఖ్యాంశాలు: సదస్సును ఉద్దేశించి అడిషనల్ డీసీపీ కుషాల్కర్ మాట్లాడుతూ. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. మహిళల రక్షణ కోసం ఉన్న వివిధ చట్టాల గురించి, ముఖ్యంగా గృహ హింస నిరోధక చట్టం మరియు వేధింపులకు వ్యతిరేకంగా ఉన్న సెక్షన్ల గురించి అవగాహన కల్పించారు. మహిళలు ఆపదలో ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 'షీ టీమ్స్' సేవలు మరియు డయల్ 100 వినియోగంపై సూచనలు చేశారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన బాల్య వివాహాలు, సైబర్ వేధింపులు మరియు వరకట్న వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమాజంలో ఆడ, మగ ఇద్దరూ సమానమేనని, మహిళలకు గౌరవం లభించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.ప్రతి మహిళ తన హక్కులను తెలుసుకోవాలి. భయం వీడి సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలి.



మహిళల భద్రతకు సిద్దిపేట పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ తెలియజేశారు. అనంతరం మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయడం జరిగినదని. ఈ సదస్సులో స్థానిక పోలీసు అధికారులు ఏసిపి రవీందర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టు టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ , ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎబి. దుర్గా, న్యాయవాది రోహిణి, డిప్యూటీ డిఆర్డిఓ సుదీర్ బాబు, స్నేహిత ఎన్జీవో ఆర్గనైజేషన్ వసంత మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల భద్రత సైబర్, లింగ సమానత్వం,నేరాలపై అప్రమత్తత అవసరం

**వనపర్తి :** భరోసా, ఏహెచ్‌టీయూ, షీ టీం, సైబర్ క్రైం, సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సైబర్ నేరాలు, లింగ వివక్ష, వేధింపుల నివారణపై సూచనలు భరోసా, ఏహెచ్‌టీయూ, షీ టీం సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగులకు అవగాహన సమాజంలో సురక్షిత వాతావరణం నెలకొనాలంటే ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా ఉండాలని కార్యాలయాల్లో లింగ సమానత్వం, మహిళల గౌరవం ప్రతి సంస్థ బాధ్యతగా భావించాలని వనపర్తి డీసిఆర్బి డీఎస్పీ, బాలాజీ నాయక్ అన్నారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల భద్రత, రక్షణ, మాదకద్రవ్యాల వ్యతిరేక సంక్షేమ వారోత్సవాలలో భాగంగా బుధవారం 3వ రోజు కార్యక్రమం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భరోసా, ఏహెచ్‌టీయూ, షీ టీం సంయుక్తంగా ఉద్యోగులు, సిబ్బంది మరియు సంస్థల ప్రతినిధులకు లింగ సమానత్వం, సైబర్ నేరాలు, వేధింపుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరం. తెలియని లింకులు, కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలి. కార్యాలయాల్లో మహిళలపై ఎటువంటి వేధింపులు జరిగినా




వెంటనే ఫిర్యాదు చేయాలని, లింగ సమానత్వం ప్రతి సంస్థలో అమలు కావాలని కోరుతున్నాము. సురక్షితమైన పని వాతావరణం ఏర్పడితేనే సంస్థలు అభివృద్ధి సాధిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్,మల్లికార్జున్, ఏ హెచ్ టి యు ఎస్సై,అంజద్, సైబర్ క్రైమ్ ఎస్సై,రవి ప్రకాష్, భరోసా కోఆర్డినేటర్, శిరీష, షీ టీం సిబ్బంది, శ్రీనివాసులు, శ్రీశైలం, యాజిరెడ్డి,సైబర్ క్రైం, సిబ్బంది, విజయ్, లోకేష్, పవన్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో సత్తా చాటిన వనపర్తి విద్యాసంస్థలు

**వనపర్తి :** పదో తరగతి ఫలితాలలో వనపర్తి పట్టణంలోని పలు విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి మరోసారి తమ ప్రతిభను చాటారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విద్యార్థుల ను అభినందించారు. అనుస్ అకాడమీలో చదువుతున్న టిఆర్ఎస్వి నాయకులు భాగ్యరాజ్ కుమార్తె అక్షర 547/600 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచింది. వనపర్తి టౌన్ ఫస్ట్‌గా, జిల్లా సెకండ్‌గా డా. సీ.వి. రామన్ టాలెంట్ స్కూల్ విద్యార్థిని ఎ. సంజన 582/600 మార్కులతో అద్భుత ఫలితం సాధించింది. సీ.వి. రామన్ టాలెంట్ స్కూల్ చెందిన మరో విద్యార్థిని మదిహ 564/600 మార్కులు సాధించి ప్రతిభను చాటింది. ఈ సందర్భంగామాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహమే ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాగన్న యాదవ్, నరసింహ,కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్, సుబ్బు నందిమల్ల, సయ్యద్ జమీల్, అలీమ్, వంశీ,



కుమార్, సంతోష్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ మాఫియా అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా సమితి డిమాండ్



**నరసరావుపేట :** పల్నాడు జిల్లాలో జరుగుతున్న మెడికల్ మాఫియా అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయము ఎదుట నిరసన వ్యక్తం చేసి కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు మహంకాళి సుబ్బారావు,సుభాని మాట్లాడుతూ జిల్లాలో ఈ మధ్యకాలంలో హాస్పిటల్స్ మరియు కొంతమంది మెడికల్ స్టోర్లు ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘిస్తూ, ధనార్జన ధ్యేయంగా నకిలీ మందులు అమ్ముతున్నారని ఈ విషయం డ్రగ్ అధికారులకు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తున్నారని వారన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులు ప్రజారోగ్యాన్ని సేవగా భావించకుండా వ్యాపారంగా మార్చి దోపిడికి పాల్పడుతున్నారని వారన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల బలహీనతను ఆసరాగా చేసుకొని అవసరానికి మించిన బిల్లులు వేయటం, అవసరంలేని పరీక్షలు మరియు చికిత్సలు చేయించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని దెబ్బతిస్తున్నారు. ఇక మరోవైపు జిల్లాలో కొంతమంది మెడికల్ స్టోర్లు చట్టాలను పక్కనపెట్టి ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తుమందుల విక్రయం, అనుమతి లేని అబార్షన్ మాత్రల రహస్య అమ్మకాలు లైసెన్స్ లేకుండా మెడికల్ షాపులు నిర్వహణ వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు అని అన్నారు. ఈ పరిస్థితి సాధారణ ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుంది. కాబట్టి ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. లైసెన్స్ లేని మెడికల్ స్టోర్లను తక్షణమే సీజ్ చేయాలి. అన్ని మెడికల్ షాపులు, ప్రైవేట్ హాస్పిటల్స్ పై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చట్టపరమైన చర్య తీసుకోవాలి, మెడికల్ షాపులో రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారా అనేదానిపై అధికారులు పరిశీలన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మల్లికార్జున, నాగరాజు, బొంత పృథ్వి, కె.దుర్గా, జగదీష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఏడాదిన్నరలో ముగ్గురిని మార్చింది..

### పైగా ప్రైవేట్ వీడియోలు.. కన్నీళ్లు పెట్టిస్తున్న భర్త లెటర్..

**హైదరాబాద్ :** నా భార్య రేణుకకు ఏలోటు రాకుండా చూసుకున్నా.. కానీ.. ఆమె ఏడాదిన్నరలోనే ముగ్గురితో వివాహేతర సంబంధం పెట్టుకుంది.. అంతేకాకుండా.. ప్రైవేట్ వీడియోలను రికార్డు చేసుకోగా.. ఓ లవర్ దానిని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. ఆ దారుణాలను చూసి నేను ఎలా తట్టుకోగలగాలి.. అసలు రేణుకకు అసలు ఏం కావాలి.. ప్రేమ నా లేక శృంగారమా..? '' అంటూ ఓ భర్త.. ఏకంగా 19 పేజీల సూసైడ్ నోట్ రాసి.. ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య అరాచకాలకు మరో భర్త బలైపోయిన సంఘటన హైదరాబాద్ నగరంలో సంచలనంగా మారింది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సీతారాం ఆ లేఖలో ప్రస్తావించిన విషయాలు సంచలనంగా మారాయి.. ఏ అమ్మాయి కూడా అలా చేయవద్దంటూ సీతారాం తన వేదనను లేఖ రూపంలో పంచుకున్నాడు. ఏపీలోని మార్కాపురానికి చెందిన సీతారాం, నంద్యాలకు చెందిన రేణుకకు 2018లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాచుపల్లిలో నివాసం ఉండేవారు.. ఈ క్రమంలోనే.. భార్య వివాహేతర సంబంధాలు బయటపడటం, ఇన్‌స్టాలో వీడియోలు బయటపడటంతో ఫిబ్రవరిలో ట్యాంక్‌బండ్ లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.అయితే.. సీతారాం తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా సంచలన విషయాలు వెలుగుచూశాయి. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సీతారాం రాసిన 19 పేజీల సూసైడ్ లేఖను స్వాధీనం చేసుకున్నారు.తన భార్య వివాహేతర సంబంధాలే తన చావుకు కారణం అంటూ సీతారాం లేఖలో ప్రస్తావించాడు.. 19 పేజీల్లో రేణుక వివాహేతర సంబంధాలపై పూర్తి విషయాలు రాశాడు.. రేణుక ముగ్గురితో వివాహేతర సంబంధం పెట్టుకుందని.. ఏడాదిన్నరలోనే ముగ్గురితో వివాహేతర సంబంధం నడిపిందని తెలిపాడు. ఒకరితో ప్రైవేట్‌గా ఉన్న సమయంలో ఆ వీడియోలను రికార్డ్ చేసిందని తెలిపాడు.."ఒక అమ్మాయి ప్రైవేట్ వీడియోలను రికార్డ్ చేయడం ఏంటి? రమణ అనే వ్యక్తి ఆ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు.. అవి చూసి నేను ఎలా తట్టుకోవాలి? అవి చూశాకే తెలిసింది నా భార్య నిజస్వరూపం.. నా భార్యకు ఏలోటు రాకుండా చూసుకున్నా.. కానీ ఆమె నాకు నమ్మక ద్రోహం చేసింది".. అంటూ సూసైడ్ లెటర్‌లో సీతారాం ఆవేదన వ్యక్తంచేశాడు.. తాను ఇంట్లో లేని సమయంలో రమణ పలుమార్లు ఇంటికి వచ్చి రేణుకతో గడిపాడని.. అసలు రేణుకకు ఏం కావాలి.. అంటూ ఆ లేఖలో ప్రశ్నించాడు సీతారాం..కాగా.. ఈ ఏడాది ఫిబ్రవరిలో హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సీతారాం రాసిన సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ సూసైడ్ కేసులో ఇప్పటికే ముగ్గురు అరెస్టయ్యారు. రేణుకతో పాటు ఆమె ఇద్దరు లవర్స్ రమణారెడ్డి, శ్రవణ్ అరెస్ట్ అయినట్లు పోలీసులు తెలిపారు.

## కోహెడ మండల కేంద్రంలో మండల

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం:

### ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్




**కోహెడ :** మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆఫ్ లైన్ నుండి ఆన్ లైన్ కి ఉండడం వల్ల రైతులకు ఇబ్బందులు రావడం వల్ల మళ్ళీ ఆఫ్ లైన్ లో కొనుగోలు కేంద్రాలు జరుగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ రైతులకు మనం అండగా ఉన్నామని తెలియడానికి ఐదుగురు సభ్యులతో కమిటీ వేస్తున్నాం.గ్రామాల్లో తాగునీరు సరఫరా లో ఇబ్బందులు రాకుండా చూసే బాధ్యత మనది అధికారులతో సమన్వయం చేయడానికి ఈ అంశం మీద ఐదుగురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నాం.ప్రభుత్వం పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో మంచి అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి మనమంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నాం.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి బడి బాట కార్యక్రమంలో భాగంగా అడ్మిషన్ల సంఖ్య పెంచేలా ఒక కమిటీ ఏర్పాటు చేయాలి.ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటేల చర్యలు తీసుకోవాలికోహెడ మండలంలో ప్రతి గ్రామంలో ఆర్వీఎం మెడికల్ కాలేజీ ద్వారా హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తున్నాం అందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి.గ్రామాల్లో ప్రతి బూత్ లో బిఎల్ఏ నియమించాలి ఓట్ల సవరణ సర్ ద్వారా బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారు.తొలగించే ఓట్లు జాగ్రత్తగా పరిశీలించారు దొంగ ఓట్లు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకోవాలి.ఈ సమావేశంలో గ్రామాలు వేరు వేరుగా కూర్చొని సమావేశం ఎర్పాటు చేసుకొని గ్రామాల సమస్యలు,పెండింగ్ పనులు అంశాలు చెప్పడంతో పాటు ఐదు అంశాలపై ఐదుగురు సభ్యులతో కమిటీ ఇవ్వాలి.గ్రామాల్లో,మండలాల్లో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలిప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవాలి. ఈ సమావేశంలో పీసీసీ జనరల్ సెక్రటరీ సౌజన్య,మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, కోహెడ సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్ వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## దృశ్యం 3 తెలుగు వెర్షన్‌పై డైరెక్టర్ జీతూజోసెఫ్ గుడ్‌న్యూస్..!


మాలీవుడ్ నుంచి రిలీజై బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన ఫ్రాంచైజీల్లో టాప్‌లో ఉంటుంది దృశ్యం జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించిన ఈ ఫ్రాంచైజీ క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కగా.. సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో ప్రేక్షకులను సీట్లకు కట్టిపడేస్తుంది. ఇప్పుడు ఈ ఫ్రాంచైజీలోమరోసారి దృశ్యం 3 కూడా వస్తుందని తెలిసిందే. దృశ్యం ఫస్ట్ పార్ట్ థియేటర్‌లో విడుదలవగా.. రెండో పార్టు ఓటీటీలో విడుదలైంది. రెండు పార్టులను తెరకెక్కించిన ఆశీర్వాద్ సినిమాస్ దశ్యం 3ని కూడా తెరకెక్కిస్తోంది. మలయాళంలో మోహన్ లాల్ , మీనా కాంబోలో వస్తోన్న దృశ్యం 3 మే 21న గ్రాండ్‌గా విడుదల కానుంది. తెలుగులో వెంకటేశ్, మీనా కాంబోలో రావాల్సిన దృశ్యం 3 సినిమా వెంకీ బిజీ షెడ్యూల్స్ వల్ల తెరకెక్కించడం లేదని ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే వెంకీ దృశ్యం 3 కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు నిరాశ మిగిలింది. వారి కోసం డైరెక్టర్ జీతూ జోసెఫ్ గుడ్‌న్యూస్ అందించాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో చిట్‌చాట్ సెషన్‌లో దృశ్యం 3 మలయాళ వెర్షన్‌తోపాటు మే 21నే తెలుగు, తమిళం, కన్నడ డబ్బింగ్ వెర్షన్లు కూడా విడుదలవుతాయని చెప్పాడు. మొత్తానికి తెలుగు రీమేక్ లేకున్నా డబ్‌డ్ వెర్షన్ వస్తుండటంతో కొంత రిలీఫ్ అవుతున్నారు మూవీ లవర్స్. కాగా హిందీలో అజయ్ దేవ్‌గన్, శ్రియా కాంబోలో దృశ్యం 3 కూడా తెరకెక్కుతుండగా.. ఈ మూవీని 2026 అక్టోబర్ 2న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. అంటే ఒరిజినల్ (మలయాళం) వెర్సన్ రిలీజైన 6 నెలల తర్వాత హిందీలో రాబోతుందన్నమాట.




## ప్రముఖ నటి కూతురు.. ఫస్ట్ సినిమా పోస్టర్ విడుల

ప్రముఖ నటి వనితా విజయ్‌కుమార్ కూతురు జోవిక టాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుంది. తాను నటిస్తున్న కొత్త సినిమా అగధ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. స్టార్ కిడ్‌గా గుర్తింపు ఉన్న జోవిక తమిళ్ బిగ్ బాస్ సీజన్- 7లో కనిపించిన విషయం తెలిసిందే.. తమిళ్‌లో గతేడాది మిసెస్ ఐ మిస్టర్ మూవీతో అలరించిన జోవిక ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను పలకరించనుంది. ప్రముఖ నిర్మాత--దర్శకుడు ఎం.ఎస్. రాజు దర్శకత్వంలో రానున్న చిత్రం అగధ.. మిస్టికల్ డివైన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీలో హరిణి పాత్రలో జోవిక కనిపించనుంది. ఈ చిత్రంలో హీరోయిన్ కామాక్షీ భాస్కర్ల ప్రధాన పాత్ర పోషించారు. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్‌పై కాశీ విశాలాక్షి బలుసు నిర్మించిన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో త్వరలో విడుదల కానుంది. ఈ మూవీలో మహాదేవి పాత్రలో నటించిన కామాక్షీ భాస్కర్ల లుక్‌ని కొద్దిరోజుల క్రితమే రివీల్ చేశారు. "డర్టీ హరి' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న శ్రవణ్ రెడ్డికి ఎం.ఎస్. రాజు. మరోసారి 'అగధ'లో సింహ పాత్ర చేసే అవకాశం ఇచ్చారు. కథలోని దైవిక, ఆధ్యాత్మిక అంశాల చుట్టూ ఉన్న రహస్యాన్ని ఛేదించే పాత్రను సింహ పోషించారు. 85 రోజుల షూటింగ్... విస్తృతమైన సెట్ వర్క్... దాదాపు 45 నిమిషాల వీఎఫ్ఎక్స్‌తో 'అగధ' ప్రేక్షకులకు ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుంది" అని చిత్రయూనిట్ పేర్కొంది.





## ఓటీటీలోకి శర్వానంద్ 'బైకర్'.. స్ట్రీమింగ్ ఎప్పటి నుంచంటే?

టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ నటించిన లేటెస్ట్ స్పోర్ట్స్ డ్రామా 'బైకర్' ఓటీటీలోకి రాబోతుంది. భారతదేశంలోనే మొట్టమొదటి మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రం, థియేటర్లలో విడుదలైన నెల రోజుల్లోనే డిజిటల్ ప్రేక్షకులను పలకరించబోతోంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు దక్కించుకుంది. దీంతో ఈ చిత్రం మే 1 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఇది అందుబాటులోకి రానుంది. ఇక హిందీలో ఈ సినిమాను 'శర్వా' అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో శర్వానంద్ సరసన మాళవిక నాయర్ కథానాయికగా నటించగా, సీనియర్ నటుడు రాజశేఖర్ కీలక పాత్రలో కనిపించారు. ఒక ప్రొఫెషనల్ బైక్ రేసర్ తన కెరీర్‌లో ఎదుర్కొనే సవాళ్లు, తండ్రి ఆశయాల కోసం అతను చేసే పోరాటాన్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారు. థియేటర్లలో మిశ్రమ స్పందన లభించినప్పటికీ, రేసింగ్ సీక్వెన్స్ మరియు టెక్నికల్ వాల్యూస్ పరంగా సినిమాకు మంచి ప్రశంసలు దక్కాయి.




## రితేష్ రాణా మార్క్ కామెడీ థ్రిల్లర్.. సత్య 'జెట్లీ' నుంచి కొత్త ట్రైలర్

మత్తు వదలరా పార్ట్ 1,2 చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కమెడియన్ సత్య హీరోగా, విలక్షణ దర్శకుడు రితేష్ రాణా తెరకెక్కించిన తాజా చిత్రం 'జెట్లీ'. ఈ చిత్రం మే 01న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా కొత్త ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. అ ట్రైలర్ చూస్తుంటే కథను మొత్తం ట్రైలర్‌లోనే రివీల్ చేసినట్లు తెలుస్తుంది. సత్య తనదైన టైమింగ్ మరియు మేనరిజమ్స్‌తో పూర్తిస్థాయి హీరోగా మెప్పించబోతున్నాడు. మిస్ యూనివర్స్ ఇండియా 2024 రియా సింఘా ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అవుతుండగా, వెన్నెల కిషోర్, వైవా హర్ష మరియు అజయ్ వంటి హేమాహేమీలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై చెర్రీ నిర్మించిన ఈ చిత్రానికి కాలా భైరవ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. సెన్సార్ నుంచి ఇప్పటికే ఖ/ూ సర్టిఫికెట్ అందుకున్న ఈ చిత్రం, సమ్మర్ కానుకగా మే 1, 2026న థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించడానికి సిద్ధమైంది. సత్య మార్క్ కామెడీ మరియు రితేష్ రాణా స్టైలిష్ టేకింగ్ కలగలిసిన ఈ సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## కందుల సులోచనగా అనుపమ.. కొత్త మూవీ పోస్టర్ విడుదల

శర్వానంద్ భోగి సినిమా నుంచి అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ లుక్ తాజాగా విడుదల చేశారు. 1960 నేపథ్యంలో సాగే ఈ కథకు అనుగుణంగా ఆమె లుక్ ఉంది. ఇప్పటికే శర్వానంద్ లుక్‌ను కూడా మేకర్స్ షేర్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఏడాది 'నారీ నారీ నడుమ మురారి', బైకర్ చిత్రాలతో జోరు మీదు ఉన్న శర్వా.. హ్యాట్రిక్‌పై కన్నేశాడు. భోగి సినిమాతో తప్పకుండా హిట్ కొట్టాలని ఆయన ఉన్నారు. ఈ మూవీని దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్నారు. భోగి మూవీలో కందుల సులోచన రాణి పాత్రలో అనుపమ కనిపించనుందని తాజాగా మేకర్స్ ప్రకటించారు. తాజాగా విడుదలైన పోస్టర్ అనుపమ తన సాధారణ ఇమేజ్‌కు భిన్నంగా ఉంది. బోల్డ్, డీగ్లామరైజ్డ్ పాత్రలో కనిపించడంతో ఈ లుక్ అందరి దృష్టిని ఆకర్షించింది. పోస్టర్‌తో పాటు చిత్ర యూనిట్ ఇలా ఒక క్యాప్షన్ కూడా చేర్చింది. "ప్రకృతి బిడ్డ... గంగా నిలయం... కందుల గర్వం... భోగికి ప్రాణం" అని అనుపమ గురించి వర్ణించారు. ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర ప్రాంతాలతో ముడిపడిన ఈ పీరియాడిక్ స్టోరీని పాన్ ఇండియా రేంజ్‌లో నిర్మిస్తున్నారు. ఇందులో డింపుల్ హయాతి, రోహిత్ పాఠక్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. 'భోగి' చిత్రం ఆగష్టు 28, 2026న థియేటర్లలో విడుదల కానుంది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967